క్లుప్తంగా

సేంద్రియ పంటలే ఆరోగ్యకరం



నిజామాబాద్ సిటీ: అధిక ఎరువులు, రసాయనాలు వాడి పండించే పంటలు ఆరోగ్యానికి హానికరమని, సేంద్రియ విధానంలో పండించిన పంటలను ఆదరించాలని రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు. నగరంలోని 24వ డివిజన్ సాయినగర్‌లోని ఆకుల పాపయ్య నగర్‌లోని వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం పరిశీలించారు. జామ, బొప్పాయి, సపోట పండ్ల తోటలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ విధానాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం బల్దియా కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. బల్దియాకు రావాల్సిన పన్నులను వెంటనే వసూళ్లు చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 31లోపు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ అన్నారు. గురువారం నాందేవాడలోని బీసీ వసతి గృహంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. వీడియోల రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, నర్సయ్య, రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్ రూరల్: మండలంలోని సారంగపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఉత్తమప్రతిభ కనబర్చడంతో ఉపాధ్యాయులు గురువారం అభినందించారు. అందులో పల్లపు రక్షిత ఛత్తీస్‌ఘడ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. అనంతరం రక్షితకు ఉపాధ్యాయులు రూ.4వేల ప్రోత్సాహకాన్ని అందించారు. తిర్మన్‌పల్లికి చెందిన సాయిదీక్షిత నెట్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికై నట్లు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీతాదేవి తెలిపారు. సాయిదీక్షితను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. అభ్యర్థులు పీజీలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈనెల 21న కళాశాలలో ఇంటర్వ్యూ ఉంటుందని అభ్యర్థులు ఒర్జినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని అన్నారు.

మహారాష్ట్ర విద్యార్థులకు ఆర్థికసాయం



నిజామాబాద్ రూరల్: షిరిడీలోని శ్రీసాయి సన్నిధి భవనంలో ప్రతిభ కలిగి చదువుకోలేని స్థితిలో ఉన్న మహారాష్ట్ర విద్యార్థులకు జిల్లా కేంద్రానికి చెందిన శ్రీకాశీ అన్నపూర్ణ వాసవి ఆర్య వైశ్య సభ్యులు కొవ్వూరి బాలకిష్టయ్య స్మారక విద్యానిధి ద్వారా రూ. 35 లక్షల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో కాశీ సత్రం అధ్యక్షుడు భవనాసి శ్రీనివాస్, బచ్చు విలాస్, నందకుమార్ గాడేవార్, కొవ్వూరి గుండయ్య, కొవ్వూరి జగన్, పద్మజగన్, ప్రకాశ్ పాల్గొన్నారు.

మాకు లేదా కుటుంబ సర్వే?

- గాయత్రినగర్‌లో పత్తాలేని ఎన్యుమరేటర్లు
- అధికారుల కోసం కాలనీవాసుల ఎదురుచూపులు
- ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని అయోమయం



గాయత్రినగర్ రోడ్‌నెంబర్-1లో సర్వేచేయని వీధి



మున్సిపల్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే పూర్తిస్థాయిలో సాగడం లేదు. నగర పరిధిలో 98 శాతం పూర్తయినట్లు బల్దియా అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. నగరంలోని పలు డివిజన్లలోని కాలనీల్లో ఇంటింటి సర్వేను అధికారులు మర్చిపోయారు. సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లు రావడం లేదు. స్టిక్కరింగ్ వేసి సర్వేను మరిచారు.

గాయత్రినగర్‌లో కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సెప్టెంబర్ 30న స్టిక్కరింగ్ వేశారు. తర్వాత నవంబర్ 1 నుంచి ఇంటింటి సర్వే చేపట్టారు. సూపర్‌వైజర్లు పర్యవేక్షణ చేశారు. అయితే పలు కాలనీల్లో మాత్రం సర్వే చేయలేదు. గాయత్రినగర్(24 డివిజన్)తో పాటు వినాయక్ నగర్(డివిజన్), ఆర్టీసీ కాలనీ (3వ డివిజన్), నాగారం (9వ డివిజన్), అర్సపల్లి, అహ్మద్‌పురా కాలనీ, మాలపల్లి కాలనీల్లో ఇంకా సర్వే చేయాల్సిన ఇళ్లు చాలా ఉన్నాయి.

స్టిక్కర్ వేశారు.. సర్వే మరిచారు..

గాయత్రినగర్‌లో 100 ఇళ్లు..

నగరంలోని 24వ డివిజన్‌లోని కొన్ని కాలనీల్లో సర్వే చేయలేదు. గాయత్రినగర్, రోడ్ నెం.1లో ప్రధాన వీధిలోని ఓ వైపు అసలు సర్వేనే చేయలేదు. స్టిక్కరింగ్ మాత్రం వేశారు. దాదాపు 150 ఇళ్లకు సర్వే చేయలేదు. గాయత్రినగర్ మెయిన్ రోడ్డు వద్ద వేంకటేశ్వర కల్యాణ మండపం ఎదురుగా కుడిచేతి వైపు ఉన్న ఒక్క ఇంట్లో కూడా సర్వే కాలేదు. ఇంటి నంబర్ 3-3-341, 3-3-360, 3-3-353 వంటి లైన్లలో సర్వే జరగలేదు.

కాలనీవాసుల ఎదురుచూపులు

సర్వే చేసేందుకు వచ్చే అధికారుల కోసం కాలనీవాసులు ఎదురుచూస్తున్నారు. సర్వే చేస్తారేమోనని గత పది రోజులుగా మున్సిపల్ అధికారులు, ఎన్యుమరేటర్ల కోసం కాలనీవాసులు ఎదురుచూసి విసిగిపోయారు.

ఫిర్యాదు చేసినా..

సర్వే కాకుంటే ఫిర్యాదు చేయమని బల్దియా అధికారులు టోల్‌ఫ్రీ నంబర్ ఇచ్చారు. కానీ ఆ నంబర్‌కు ఫోన్‌చేస్తే సరైన సమాధానం రావడం లేదని పలువురు వాపోతున్నారు. సర్వేకు అధికారులను పంపిస్తున్నామంటున్నారే తప్ప అధికారులు రావడం లేదు. బల్దియాలో ఫిర్యాదు చేసినా లాభం లేదని రిటైర్డు ఉద్యోగి తెలిపారు. ఇకనైనా బల్దియా కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఇంటి వద్దే ఉంటున్నా..



గాయత్రినగర్, రోడ్డునెంబర్ 1లో మొదటి ఇల్లు మాదే. మా ఇంటి ముందున్న ఇంటికి సర్వే చేశారు. కానీ మా ఇంటికి అధికారులు సర్వే కోసం రాలేదు. సర్వే కోసం వస్తారేమోనని బయటకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నా..

– నర్సుబాయి, గాయత్రినగర్‌వాసి

ఫిర్యాదు చేసినా ఫలితం లేదు



గాయత్రినగర్‌లో అంతా సర్వే చేశారు. కేవలం మా లైన్‌లో మాత్రం సర్వే కాలేదు. సమస్యను స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లాం. నేరుగా బల్దియాలో వెళ్లి కూడా ఫిర్యాదు చేశాం. అయినా అధికారుల్లో స్పందన లేదు.

– శంకర్, గాయత్రినగర్ వాసి

అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..



డివిజన్‌లో కొన్ని ఇళ్లలో సర్వే కాలేదని బల్దియా అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. సర్వే చేయించాలని కాలనీవాసులు ప్రతీ రోజు మా ఇంటికి వస్తున్నారు. సర్వే చేపట్టాలని కమిషనర్‌కు కూడా ఫోన్‌లో చెప్పా. ఎవరూ రావడం లేదు.

– ఇప్పకాయల కిశోర్, కార్పొరేటర్ భర్త

టోల్ ఫ్రీకి ఫిర్యాదు చేయాలి



సర్వే చేయలేదంటు మాకు ఫిర్యాదులు వస్తున్నాయి. మేం వెంటనే స్పందిస్తున్నాం. చివరకు ప్రత్యేక అధికారులను పంపి సర్వే చేయిస్తున్నాం.ప్రతి ఇంటిని సర్వే చేయిస్తాం. నగరవాసులు ఆందోళన చెందొద్దు.

– ఎస్ శంకర్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిచ్‌పల్లి/ ధర్పల్లి: జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం టీయూసీఐ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా నాయకులు మురళి, జీపీ గంగాధర్, కారోబార్ల సంఘం అధ్యక్షులు సురేశ్, కార్మికులు పాల్గొన్నారు. ధర్పల్లిలో గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులుతో కలిసి ధర్నా నిర్వహించారు. జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల జేఏసీ నేతలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకొని, జేఏసీ నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేశ్ ఆరోపించారు. కార్యక్రమంలో ఆశన్న, విలాస్, సాయిలు, కృష్ణ, గంగాధర్, రాములు, రమేశ్, రవి, సులోచన, సునీత పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల భారీ ర్యాలీ



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

నిజామాబాద్‌అర్బన్/ మోపాల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు గురువారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కంఠేశ్వర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి అనంతరం ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. ధర్నా చౌక్‌లో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు, విజయ్, గంగామణి, ప్రకాశ్, అప్సర్, కిరణ్, జాన్, సత్యపాల్, గంగాధర్, ప్రభువు, రమేశ్, రాణి సుప్రజ, పద్మా తదితరులు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము డిమాండ్‌చేశారు. మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, జెడ్పీహెచ్‌ఎస్‌ల ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజన సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళనకు మద్దతుగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాము, దేవదాస్, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ: పార్లమెంట్ సమావేశాల్లో అంబేడ్కర్‌ను అవమానించేలా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. నగరంలోని పులాంగ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, రత్నాకర్, రాజేశ్వర్ రావు, సుభాష్ జాదవ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

జక్రాన్‌పల్లి: పార్లమెంటులో అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని మనోహరాబాద్‌లో ఎస్సీ మాల సంఘం సభ్యులు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. రొడ సాయన్న, రాజ్‌కుమార్, యోసెఫ్, పబ్బ రాజ్ కుమార్, దాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

సుభాష్‌నగర్: నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న డీ–9 సెక్షన్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు టౌన్-2 ఏడీఈ ఆర్ ప్రసాద్‌రెడ్డి గురువారం పేర్కొన్నారు. డీ–2, 3, 5, 9 సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కార వేదికలో పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

సుభాష్‌నగర్: నగరంలోని పవర్ హౌస్ కంపౌండ్‌లో ఉన్న సమావేశ హాల్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రాపల్లి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎస్ఈ కోరారు.

నేడు టీపీసీసీ క్రికెట్ కప్ టోర్నీ సెమీఫైనల్

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ క్రికెట్ కప్ టోర్నమెంట్ సెమీఫైనల్, ఫైనల్ ఉంటుందని నిర్వాహకుడు శ్రీనివాస్‌గౌడ్ గురువారం తెలిపారు. ఈ నెల 3 నుంచి 20 వరకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేత, రన్నర్‌లకు ట్రోఫీలు, నగదు బహుమతులను ఏసీపీ బస్వారెడ్డి చేతుల మీదుగా అందించనున్నట్లు పేర్కొన్నారు.

దుష్ప్రచారం చేయడం సరికాదు

ధర్పల్లి: కాంగ్రెస్ నాయకులు కుంటను కబ్జా చేశారని కొందరు మాజీ ప్రజాప్రతినిధులు దుష్ప్రచారం చేయడం సరైంది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాలను నిరూపించాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, నాయకులు బాలయ్య, శ్రీనివాస్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ పాదుకలను దర్శించుకున్న భక్తులు



నిజామాబాద్ రూరల్: రామదాసి రామదీక్ష గురుపీఠం, చిలుకూరు హైదరాబాద్ వ్యాస్తవ్యుడు సురేశ్ ఆత్మరాం మహరాజ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రానికి శ్రీరాముని బంగారు పాదుకలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంఠేశ్వర్‌లోని శ్రీరామగార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్వామి వారి పాదుకలను ఉంచారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా పద్మావతి దంపతులు, వీహెచ్‌పీ జిల్లా సహకార దర్శి ధాత్రిక రమేశ్, ప్రసన్నకుమార్, శాంత, భక్తులు పాదుకలను దర్శించుకున్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని షిరిడీ సాయిబాబా విశ్వస మాజీ సభ్యుడు(హైదరాబాద్) మైనంపాటి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మాధవనగర్ సాయిబాబా ఆలయంలో సాయిమధుర ప్రవచనాలను చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ధర్పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ మాలతి సూచించారు. మండలంలోని దమ్మన్నపేట్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం పరిశీలించారు. వంటగదిలోని సామగ్రిని పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి, తప్పిదాలు లేకుండా సర్వేను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్ఐ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

చెత్తను తొలగించారు



సాక్షి ఎఫెక్ట్..

జెండాగల్లీలో రోడ్డుపై చెత్తాచెదారం వ్యాపిస్తోందని 'సాక్షి' దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. చెత్తాచెదారం తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేసి రోడ్డును శుభ్రం చేశారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్– నిజామాబాద్

నేటి చిత్రం: డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం..



నగరంలోని గాయత్రినగర్‌లో ఉన్న శ్మశాన వాటిక వద్ద మురికి కాలువలో చెత్తాచెదారంతో పాటు చనిపోయిన పశువులను కూడా వేస్తుండడంతో దుర్వాసన వస్తోంది. ఎనిమిది ఫీట్లు ఉన్న ఈ డ్రెయినేజీకి ఒక పక్కన ప్రహరీ ఉన్నా కాలనీ పక్కన ఏమీ లేకపోవడంతో డ్రెయినేజీలో ఎవరైన జారిపడితే ఇక అంతే సంగతి. ఇటీవల ఆనంద్‌నగర్‌లో ఒక పాప డ్రెయినేజీలో పడి కొట్టుకుపోయి మృతిచెందిన ఘటన తెలిసిందే. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి లోతైన డ్రెయినేజీని శుభ్రపరచి, ప్రహరీని నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్– నిజామాబాద్

మాల మహానాడు నాయకుల అరెస్ట్



డిచ్‌పల్లి పీఎస్‌లో మాలమహానాడు నాయకులు



సిరికొండలో..



మోపాల్‌లో..

డిచ్‌పల్లి/ సిరికొండ/ మోపాల్: మాలమహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాలమహానాడు నాయకులను గురువారం డిచ్‌పల్లి, సిరికొండ, మోపాల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పత్తి ఆనంద్, ప్రమోద్, తలారి సాయన్న తదితరులు ఉన్నారు. సిరికొండలో మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి హేమంత్, ములుగు రాజేశ్వర్, సుంకరి రాకేశ్ ఉన్నారు. మోపాల్‌లో గొర్కంటి లింగం, క్యాసాల భరత్ ఉన్నారు.

కూలీలకు ఆసరా భృతి అందించాలి

సిరికొండ: ఉపాధి హామీ కూలీలతో పాటు అన్ని రకాల వ్యవసాయ కూలీలకు ఆసరా భృతిని అందించాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్‌లో గురువారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు రమేశ్, దామోదర్, సాయారెడ్డి, బాల్‌రెడ్డి, గంగమల్లు, ఎర్రన్న, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు క్రియాశీలకంగా పని చేయాలి



సుభాష్‌నగర్: మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేయాలంటే బూత్ కమిటీలు క్రియాశీలకంగా పని చేయాలని బీజేపీ దుబ్బ మండల అధ్యక్షుడు గడ్డం రాజు, 36వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ పేర్కొన్నారు. గురువారం బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నగరంలోని 36వ డివిజన్‌లోని 4 బూత్ కమిటీలను కార్పొరేటర్ మాస్టర్ శంకర్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామకపత్రాలు అందజేశారు. నాయకులు రాగి నారాయణ యాదవ్, ఆమంద్ విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

రెండు సెల్ ఫోన్లు అందజేత

ఖలీల్‌వాడి: నగరంలోని రెండో టౌన్ పీఎస్ పరిధిలోని సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరికి అందించినట్లు ఎస్సై శ్రీకాంత్ గురువారం తెలిపారు. సెల్‌ఫోన్లు పోతే పీఎస్‌లో ఫిర్యాదు చేస్తే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు అప్‌లోడ్ చేస్తామన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	92,200
22 క్యారెట్స్	72,520		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

క్రమశిక్షణ అలవర్చుకోవాలి



నిజామాబాద్ నాగారం: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలోని శంకర్ భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టాలెంట్ డేను గురువారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, అథ్లెటిక్స్, పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వాసుదేవరావ్, ఎ లింబాద్రి, సీహెచ్, రవీంద్రనాథ్, పి రాఘవేందర్, సి గంగాదాస్, మల్లేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బచ్చల మల్లి -10.20,4.20, 10.35 విడుదల పార్ట్-2(తెలుగు)-1.10 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	విడుదల పార్ట్-2(తెలుగు)-10.10,7.35 యుఐ(తెలుగు)-1.20,10.30 పుష్ప-2(తెలుగు)-4.00
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35 పుష్ప-2(తెలుగు)-1.15 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05,6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.10, 1.00,7.55 పుష్ప-2 (హిందీ)-3.50 10.45
స్క్రీన్-3	విడుదల పార్ట్-2(తెలుగు)-10.00 బచ్చల మల్లి(తెలుగు)-1.35,7.30, 10.30 - యుఐ(తెలుగు)-4.35
స్క్రీన్ -4	బచ్చల మల్లి(తెలుగు)-10.25 యుఐ(తెలుగు)-1.25, 7.55 విడుదల పార్ట్-2(తెలుగు)- 4.20,10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	బచ్చల మల్లి తెలుగు)
నటరాజ్	విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15 ముఫాసా(తెలుగు)- 6.15,9.15
విజయ్	పుష్ప-2 (తెలుగు)